త్వరముగ మున్నువోయి తగ స్తంభనచేసి జలంబు మేనునం
తరువులుచేసి మెట్టులవిధం బగుమా మణిసాను వెళ్ళఁగన్.
(64)

మ॥ మలపై యంత్రవుధార యిల్లనఁగఁ జిమ్మన్ బున్నసన్నీళ్లు వే
ల్పులతాతన్వులు కంకణంపుఁ గులిశంబుల్ వెట్టి నిగ్గొట్టువా
రెలమిన్వేసవియాట వారు విడరై రేనిన్ భయంపెట్టు వీ
నులు వయ్యం జెళపెళ్ళటంచుటెమి యెంతో క్రీడవారేమరున్.
(65)

శా॥ పొందమ్ముల్ జనియించు మానసరసంబుల్ గ్రోలు చన్నాతకుణం
బందున్ స్వీకరికిచ్చుచాస్యపటమార్గాధిక్యముం గల్పకం
బందొప్పారు చిగుళ్ళచీరలను నీడాగాలిచే లాగుచుం
జందాల్పెక్కగు క్రీడలం గిరి వయస్యా స్వేచ్ఛభోగింపుమా.
(66)

మ॥ దయితోత్సంగమునం బలెన్ శిఖరి మిత్రా ప్రసన్నమా గంగ వ
ల్వయమై కన్పడునట్టి మాయలకయోపైవైరాధ్వత్వద్ఘాత యే
పయి నయ్యుచ్చవిమాన తాల్చు జలముక్పం క్తిం
జలోద్గారమున్
బ్రియముక్తాగ్రథితంపు ముంగురులనున్ మీనాఁడు స్త్రీవోలె నే.
(67)

గద్య

ఇది శ్రీమదాపస్తంబసూత్ర వాధూలసగోత్ర తాడూరి
రామరాయ పండితాగ్రపుత్ర లక్ష్మీనరసింహ
రాయ ప్రణీతంబైన మేఘసందేశ
పూర్వభాగము

---

స్రాపాతార్ద్రము లైన తంతులను నన్నా! తుడ్చి పల్మాఱు తా
నే పూరించిన మూర్ఛనల్ మఱచుచేనిల్ నీకుఁ గాన్పించెడిన్.
(25)

మ॥ ఒనరల్ గుమ్మము మీఁది పూలునిచి తా నొక్కొక్క టే నేల వం
కను లెక్కించుచు నాకు శాప మితి దాఁకల్ దక్కుమాసంబులన్
మనమందుం జవిగొంచు నేని రతిసంరంభంబుఁజింతించి తాఁ
గననౌ జామ్మి యివే గదా విరహిణీకాంతావినోదంబు లౌ.
(26)

మ॥ పను లీరీతి వొనర్చు చున్కఁ బవ లేపంబోదు పాపంతగాఁ
గన రేలేమి వినోదముల్ గలుగమిల్ గాఱింపఁ బెల్లేది ని
ద్రను నేలల్ బవళించు మత్ప్రియ నిశీథం బప్డు వాతాయ నం
బున నీ వుండి మదీయ వార్తల సుఖంబుల్ గొల్పఁ జూడంగ దే.
(27)

మ॥ చనె నేరే యటు గోరినెల్లరతు లాస్వాదింప నాతో క్షణం
బన నారే యిప్డో యుగంబుగతిఁ దాన స్రంబులల్ బుచ్చుచున్
వనటల్ జిక్కి వియోగశయ్యఁ బవళింపల్ బ్రక్కగాఁ
దూర్పుమూ
లను నొండేకళ దక్కియున్న నెలలీలల్ బోలియే నుండెడిన్. (28)

మ॥ జలదా! సోరణగండ్లఁ జల్లనగునా చంద్రాంశువుల్ బర్వినన్
దొలి ప్రేమల్ గనఁజొచ్చి వే మఱలు కన్నుందోయిపై వంతనా
నల కన్నీటను నుబ్బు తెప్ప లరమూయల్ గాంత గాన్పించు, మ
బ్బులు గప్పల్ రవి, లేచిలేవనిది యా భూపద్మినింబోలెనే.
(29)

మ॥ అలకల్ ను న్పఱి గొడ్డుస్నానములతో నాగండలంబంబులై
చలియింపల్ దన మోవిలేజివురు లాసం బేర్చు నిట్టూర్పనల్

